

చైతన్యనగర్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే భాస్కర్‌రావు సతీమణి జయ

## అభివృద్ధి చేసే వారిని ఆదరించండి

- ఎమ్మెల్యే భాస్కర్‌రావు సతీమణి జయ

మిర్యాలగూడ/దామరచర్ల, నవంబర్ 19 : నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్న ఎమ్మెల్యే భాస్కర్‌రావును ప్రజలు మరో మారు ఆదరించాలని ఎమ్మెల్యే సతీమణి జయ కోరారు. ఆదివారం పట్టణంలోని చైతన్యనగర్, దామరచర్ల మండలంలోని వాడపల్లి, విష్ణుపురం గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. పదేండ్లుగా మిర్యాలగూడ నియోజకవర్గంలో అన్ని గ్రామాలు, తండాలతో పాటు మిర్యాలగూడ పట్టణాన్ని ఎమ్మెల్యే అభివృద్ధి చేశారని చెప్పారు. నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలంటే మరోమారు ఆయనను ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఆమె వెంట బీఆర్‌ఎస్ నాయకులు పునాటి లక్ష్మీనారాయణ, నగేశ్, నాగయ్య, శివ, రామస్వామి, లక్ష్మి, శోభ, రాజ్యలక్ష్మి, సుష్మ, కల్యాణి, సునీత, మంగాదేవి, ఎంపీటీసీ అనంతలక్ష్మి, శ్రీనివాస్‌రెడ్డి, మారెళ్ల రాంరెడ్డి, భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

## మంత్రి కేటీఆర్ రోడ్‌షోకు పెద్ద ఎత్తున తరలిరావాలి

- బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు కరుణాకర్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు నామిరెడ్డి కరుణాకర్‌రెడ్డి

వేములపల్లి, నవంబర్ 19 : మిర్యాలగూడ పట్టణంలో సోమవారం జరిగే బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రోడ్‌షోకు వేలాదిగా తరలి రావాలని బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు నామిరెడ్డి కరుణాకర్‌రెడ్డి అన్నారు. ఆదివారం శెట్టిపాలెంలో విలేకరులతో మాట్లాడారు. బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లమోతు భాస్కర్‌రావు గెలుపు కోరుతూ నిర్వహించే రోడ్‌షోకు బీఆర్‌ఎస్ శ్రేణులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు. ఆయన వెంట సర్పంచ్ చిర్ర మల్లయ్యయాదవ్, శెట్టిపాలెం గ్రామశాఖ అధ్యక్షుడు గౌరు శ్రీను, ఏఎంసీ డైరెక్టర్ కట్టా మల్లేశ్‌గౌడ్, నాయకులు ఉన్నారు.

## ఆర్థిక సాయం

మాడ్గులపల్లి, నవంబర్ 19: మండలంలోని ఇందుగుల గ్రామానికి చెందిన పందిరి సైదులు ఆదివారం మృతిచెందాడు. విషయం తెలుసుకున్న తిప్పర్తి మాజీ జడ్పీటీసీ, చంద్ర ఫౌండేషన్ చైర్మన్ తండు సైదులుగౌడ్ గ్రామానికి వెళ్లి నివాళులర్పించారు. మృతుడి కుటుంబ సభ్యులకు రూ.20వేల ఆర్థిక సాయం అందించారు. ఆయన వెంట బీఆర్‌ఎస్ నాయకులు దర్శనం శ్యాంసుందర్, సైదులు, పుల్లెంల ఏడుకొండలు, రాం బాబు ఉన్నారు.


నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

WANTED
★ రామకృష్ణ గ్రూప్ (TS No. 1) Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులకు/పేషెంట్ల సేవకు, వంట/ఇంటి పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. తెలంగాణ అంతటా వర్కర్లను మీ ఇంటికి పంపగలము. Ph: 9618802390, 9912611122.
NT-314452

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం...
మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం
పూర్తి వివరాలకు :
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.

| | | |
|---|---|---|
| నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635 |
| హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777638 |
| మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777196 | చౌటుప్పల్ : 9182777638 |


# బీఆర్‌ఎస్‌తోనే మిర్యాలగూడ అభివృద్ధి

- ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్
- అభివృద్ధి చేశా.. ఆశీర్వదించండి : ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు



పాములపాడులో ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్, పక్కన ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు

మాడ్గులపల్లి, నవంబర్ 19 : బీఆర్‌ఎస్‌తోనే మిర్యాలగూడ నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమని రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్యయాదవ్ అన్నారు. ఆదివారం మండలంలోని పాములపాడు, పోరెడ్డిగూడెం, చిరుమర్తి, ఆగామోత్కూర్, గుర్రప్పగూడెం, బొమ్మకల్ గ్రామాల్లో మిర్యాలగూడ నియోజకవర్గ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లమోతు భాస్కర్‌రావుతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదేండ్ల కింద ఉన్న మిర్యాలగూడను ఇప్పటి మిర్యాలగూడను పరిశీలిస్తే ఎమ్మెల్యే భాస్కర్‌రావు చేసిన అభివృద్ధి ఏమిటనేది తెలిసి పోతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలను మభ్యపెట్టేందుకు అమలుకు సాధ్యం కాని హామీలను ఇస్తూ ఓట్లు పొందేందుకు యత్నిస్తున్నారని పేర్కొన్నారు. సమైక్య పాలనలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రజలకు చేసిందేమీ లేదన్నారు. స్వరాష్ట్రంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఏర్పడిన పదేండ్ల కాలంలోనే గణనీయమైన అభివృద్ధిని సాధించిందన్నారు. అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందించిన ఘనత బీఆర్‌ఎస్ ప్రభుత్వానిదే అన్నారు. రైతులకు రైతుబంధు, రైతుబీమాను అందించింది బీఆర్‌ఎస్ ప్రభుత్వం మాత్రమే అన్నారు. గత శాసనసభ ఎన్నికల్లో పార్టీ ప్రకించిన మ్యానిఫెస్టోను పక్కాగా అమలు చేసింది బీఆర్‌ఎస్ మాత్రమే అన్నారు. రాష్ట్రంలోని అన్ని గ్రామాలను అభివృద్ధి చేయడంతో పాటు అన్ని అంతర్గత రోడ్లను సీసీగా మార్చిన ఘనత బీఆర్‌ఎస్ ప్రభుత్వానిదే అన్నారు. కోట్ల రూపాయలను వెచ్చించి చెరువులను అభివృద్ధి చేసి ప్రజల సాగు, తాగునీటి కష్టాలను తీర్చిందన్నారు. రైతులకు, పరిశ్రమలకు 24 గంటల విద్యుత్‌ను అందించిన ఏకైక రాష్ట్రంగా తెలంగాణ దేశ చరిత్రలో నిలిచిందన్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం మూడో సారి అధికారంలోకి రాగానే దివ్యాంగుల పింఛన్ రూ.4వేల నుంచి రూ.6వేలకు, ఆసరా పింఛన్ రూ.5వేలకు పెంచనున్నట్లు చెప్పారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లమోతు భాస్కర్‌రావును అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.

### పల్లెల రూపురేఖలు మార్చాం : ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు

సీఎం కేసీఆర్ పాలనలో గ్రామాలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందడంతో వాటి రూపురేఖలు మారిపోయాయని ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. ఒకప్పుడు పల్లెలు మురుగు కూపాలుగా ఉండగా నేడు పచ్చదనం, పరిశుభ్రతతో విరాజిల్లుతున్నాయని పేర్కొన్నారు. గత పాలకుల హయాంతో దరఖాస్తు ఇచ్చి దండం పెట్టినా పట్టించుకోలేదని, కానీ సీఎం కేసీఆర్ ప్రజల ఇబ్బందులు ముందుగానే తెలుసుకొని వారు అడుగకున్నా గ్రామాల్లో మౌళిక వసతులు కల్పిస్తున్నారని పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్రం దేశానికే దిక్సూచిగా మారిందన్నారు. ప్రతి గ్రామంలో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, వీధి దీపాలు, డంపింగ్‌యార్డు, పల్లెప్రకృతివనం, వైకుంఠధామాలు వంటి అనేక నిర్మాణాలు చేపట్టారన్నారు. రైతులకు సాగునీటిని అందించేందుకు ప్రాజెక్టులు నిర్మించినట్లు చెప్పారు. ఎన్నికల సమయంలో ప్రజలను మభ్య పెట్టేందుకు కాంగ్రెస్ నాయకులు అమలుకు సాధ్యం కాని పథకాలతో మ్యానిఫెస్టోను రూపొందించి ప్రజలను మోసం చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రజలు వారి మాయ మాటలను నమ్మి మోసపోవద్దని సూచించారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి సీఎం కేసీఆర్ నాయకత్వాన్ని బలపర్చాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ పోకల శ్రీవిద్యారాజు, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు పాలుట్ల బాబయ్య, జిల్లా కోఆప్షన్ సభ్యుడు మోసిన్‌అలీ, పీఏసీఎస్ చైర్మన్లు రాములుగౌడ్, గడ్డం స్పృధర్‌రెడ్డి, సర్పంచులు యాతం లక్ష్మి, పోరెడ్డి కోటిరెడ్డి, నాంపల్లి శ్రీశైలం, అఫ్జల్, కర్ర వనమ్మ, మారుతి వెంకట్‌రెడ్డి, నాయకులు రాజు, కృపాకర్, చొక్కారావు, చింతకాయల సైదులు, మధుసూదన్ పాల్గొన్నారు.



ఎమ్మెల్యే భాస్కర్‌రావు ప్రచారానికి హాజరైన మహిళలు, బీఆర్‌ఎస్ శ్రేణులు

## మంత్రి కేటీఆర్ రోడ్‌షోను విజయవంతం చేయాలి

- బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లమోతు భాస్కర్‌రావు

మిర్యాలగూడ, నవంబర్ 19 : సోమవారం మధ్యాహ్నం ఒంటి గంటకు మిర్యాలగూడ పట్టణంలో జరిగే బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ రోడ్‌షోకు బీఆర్‌ఎస్ శ్రేణులు, ప్రజలు వేలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లమోతు భాస్కర్‌రావు కోరారు. ఆదివారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ పట్టణంలోని హనుమాన్‌పేట ఫ్లైఓవర్ నుంచి ప్రారంభమై సాగర్ రోడ్డు మీదుగా రాజీవ్‌చౌక్ వరకు రోడ్‌షో జరుగుతుందని తెలిపారు. అనంతరం రాజీవ్‌చౌక్ వద్ద కేటీఆర్ సభ ఉంటుందని వివరించారు. మిర్యాలగూడ పట్టణంతోపాటు నియోజకవర్గంలోని అన్ని మండలాలకు చెందిన ప్రజాప్రతినిధులు, బీఆర్‌ఎస్ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, ముఖ్య కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున హాజరు కావాలని కోరారు.

## ఎమ్మెల్యే భాస్కర్‌రావుకు మద్దతుగా బీఆర్‌ఎస్ శ్రేణుల ప్రచారం



అడవిదేవులపల్లిలో ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు



మిర్యాలగూడ రూరల్ : గూడూరులో నాయకుల ప్రచారం

అడవిదేవులపల్లి, నవంబర్ 19: బీఆర్‌ఎస్ మిర్యాలగూడ అభ్యర్థి నల్లమోతు భాస్కర్‌రావును భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు ఆదివారం మండల కేంద్రంలో విస్తృత ప్రచారం చేపట్టారు. ఇంటింటి వెళ్లి మిర్యాలగూడ నియోజకవర్గంలో ఎమ్మెల్యే భాస్కర్‌రావు చేపట్టిన అభివృద్ధిని, బీఆర్‌ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ ఓట్లు అభ్యర్థించారు. బీఆర్‌ఎస్ మానిఫెస్టోలో ప్రకటించిన విధంగా పేద మహిళలకు రూ.3వేల భృతి, రూ.400కే గ్యాస్ సిలిండర్, ఆసరా పింఛన్లు, రైతుబంధు సాయం పెంపు, రేషన్ కార్డుదారులకు సన్నబియ్యం వంటి పథకాలను అమలు చేయనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు కొత్త మర్రెడ్డి, బీఆర్‌ఎస్ మండల ప్రధాన కార్యదర్శి కుర్ర శ్రీను, ఉపసర్పంచ్ కేశబోయిన కొండలు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బండి వెంకటేశ్వర్లు, కోఆప్షన్ సభ్యుడు షేక్ బాబుజాని. సర్పంచ్ కుర్ర సుజాత, ఎంపీటీసీ కుర్ర క్రాంతి, నాయకులు కుర్ర పూల్‌సింగ్, నేనావత్ శ్రీను, కరంటోతు రవి, రంగా శ్రీను, లక్ష్మణ్, బాలు, బాలాజీ, నరేశ్, శంకర్, సురేశ్, స్వామి పాల్గొన్నారు.